## నర్సు నిర్లక్ష్యం : మగ శిశువు మృతి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 16 నవంబర్ 2022


**పీలేరు, నవంబర్ 15 ప్రభాతవార్త :**



మృతి చెందిన శిశువు, పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

సదుం మండలం జాండ్ర పేటకు చెందిన దేవేంద్ర భార్య ధరణికి సోమవారం అర్ధరాత్రి పురుటి నొప్పులు రావడంతో పీలేరు పట్టణం ఎస్.కె.ఆర్. ఆసుపత్రికి కాన్పు నిమిత్తం తీసుకువచ్చారు. డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో డ్యూటీలో ఉన్న నర్సు విజయలక్ష్మి డాక్టర్ రావడం ఆలస్యమైవుతుందని గతంలో కూడా కాన్పులు ఎన్నో చేశానని నమ్మబలికి కాన్పు చేయడానికి సమాయత్తమయ్యారని దేవేంద్ర తెలిపారు. అయితే గతేంత్ర్యము లేకపోవడంతో భార్య ఆర్తనాధాలను తట్టుకోలేక నర్సు చెప్పిన మాటలకు తలొగ్గారు. కాన్పు సమయంలో నర్సు విజయలక్ష్మి ఫోన్‌లో సంభాషిస్తూ నిర్లక్ష్యంగా కాన్పు చేయడంతో మగ శిశువు మరణించారని దేవేంద్ర, ధరణిలు పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గెస్ట్ హౌస్ భవన నిర్మాణ పనులును పరిశీలించిన కలెక్టర్

### -నెలాఖరుకు అప్పగించండి : అధికారులకు ఆదేశం

**రాయచోటి.నవంబర్ 15 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణం కలెక్టరేట్‌కు తూర్పు భాగంలో నిర్మిస్తున్న గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తనిఖీ చేశారు. ఈ నెలాఖరుకల్లా గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గెస్ట్ హౌస్ ముందుభాగంలో మట్టి చదును పనులను వేగవంతం చేయాలని గెస్ట్ హౌస్‌కు వచ్చేందుకు రోడ్డు పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెనుక ఆర్ అండ్ బి డిఇ సురేష్ నాయక్, రాయచోటి తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కట్టుబట్టలతో నిరాశ్రులైనా కనికరం లేదా?

### మంత్రివర్యా!! మామీద దయలేదమయ్యా!!! -సిఎం ఆదేశాలకే దిక్కులేకపోతే... మాగోడు ఎవరికి చెప్పుకోవాలి

### అన్నమయ్య ప్రాజెక్టు వరదబాదితుల గోడు - నేడు రాయచోటిలో గృహనిర్మాణ మంత్రి సమీక్ష సమావేశం



పులపత్తూరు, దళితవాడలో పునాదుల్లోనే నిలిచిపోయిన పక్కా ఇళ్ల నిర్మాణం పనులు

**రాజంపేట అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త**

అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి యేడాది కావస్తోంది. వరదల్లో 448 మంది కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. పులపత్తూరు, మందపల్లె, రామచంద్రాపురం, గుండ్లూరు, తొగురు పేట, శేషమాంబాపురం గ్రామాల్లో 40 మంది జలవిలయానికి మృత్యువాత పడ్డారు. సర్వస్వం కోల్పోయారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత యేడాది వరదల అనంతరం గ్రామాల్లో పర్యటించారు. 2 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు వరదబాధిత గ్రామాల బాధితులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి 5 లక్షలు కేటాయించాలని సిఎంను కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి అంగీకరించారు. సిఎం ఆదేశాలతో గత యేడాది ఏప్రిల్ 13న ఒక్కో ఇంటికి 5 లక్షలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ జిఓఆర్‌టి నంబరు 21 విడుదల చేశారు. ఇప్పటికి జిఒ ఏమైందో తెలియదు. హౌసింగ్ అధికారులు మాత్రం పనులు చేపట్టలేక చేతులెత్తేశారు. ఎమ్మెల్యే కోరిక మేరకు ఓ కాంట్రాక్టర్ పులపత్తూరు లేఅవుట్‌లో 185 ఇళ్లకు పునాదులు వేశారు. బిల్లులు రాకపోవడం 2 నెలల క్రితం చేతులెత్తేశారు. ఇదే విషయాన్ని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి సిఎం దృష్టికి సెప్టెంబరు 1న తీసుకెళ్లారు. స్పందించిన సిఎం ఒక్కో ఇంటికి 5 లక్షలు నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి ధనుంజయ్యరెడ్డిని ఆదేశించారు. సిఎం ఆదేశించి 2 నెలలు దాటింది. వరదలు వచ్చి యేడాది అయ్యింది. ఇంకెప్పుడు తమకు ఇళ్లు నిర్మిస్తారు? మాపై ఇంత పగ ఎందుకు? వరద బాధితులమన్న జాలీ లేదా? మంత్రివర్యా అంటున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులు సిఎం ఆదేశాలకే అతీగతీ లేకపోతే మేము మా బాధలు ఎవరికి చెప్పాలి? ఫైనాన్స్ క్లియరెన్స్ రానిదే తామేమి చేయలేమని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యేకి, జడ్‌పి ఛైర్మన్‌కు, కలెక్టర్‌కు, ఆర్‌డిఓను అడుగుతూనే ఉన్నాం. మాకు మాత్రం బిల్లులు రాలేదు. ఎప్పుడు బిల్లులు చెల్లిస్తారు? మాపై ఎందుకింత కఠినంగా వ్యవహరిస్తున్నారు? వరద బాధితులమన్న కనికరం కూడ లేదా అంటూ బాధితులు ముక్తకంఠంతో తమగోడును వినిపిస్తున్నారు. నేడు రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలోనైనా తమ బాధలు ఆలకించి పక్కాఇళ్ల బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని చేతులెత్తి మొక్కుతున్నామంటున్నారు అన్నమయ్య వరద బాధితులు.

## జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రాయచోటి.నవంబర్ 15 ప్రభాతవార్త**



జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు ఈ నెల 19 నుంచి 21 వరకు జోనల్ స్థాయి కార్యక్రమాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. ఈ మేరకు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు పోస్టర్‌లను మంగళవారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాలు ఆవిష్కరించారు. ఈ నెల 19, 20, 21 తేదీలలో తిరుపతి మహతి కళాక్షేత్రం నందు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు అత్యంత వైభంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జోనల్ స్థాయి పోటీలు తిరుపతి నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ కడప, సత్యసాయి, అనంతపురం, నంద్యాల జిల్లాల కళాకారులకు తిరుపతి కళాక్షేత్రం నందు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జోనల్ స్థాయి విజేతలయి వారికి రాష్ట్ర స్థాయి పోటీలకు డిసెంబర్ 19, 20వ తేదీలలో తుమ్మలపల్లె కళాక్షేత్రం విజయవాడ నందు రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీలు ముఖ్యంగా కూచిపూడి నృత్యం, ఆంధ్రనాట్యం, భరతనాట్యం, గాత్రం, జానపద కళాకారులు, డప్పులు, గరగలు, తప్పెట గుళ్లు, చెక్కభజన, పులివేశాలు, బుట్టబొమ్మలు, కాళికావేశాలు ఉంటాయన్నారు. అలాగే గిరిజన కళా రూపం నిర్వహించడం జరుగుతుందన్నారు. జోనల్ స్థాయి విజేతలకు గ్రూపుకు 25వేలు, సోలోకు 10 వేల రూపాయలు, రాష్ట్ర స్థాయి విజేతలకు లక్ష రూపాయలు, సోలోకు 50 వేల చొప్పున ఇవ్వం జరుగుతుందన్నారు. పాల్గొన్న దలచినవారు ఈ నెల 17వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగభూషణం, పర్యాటక సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో పారదర్శకంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి అర్బన్.నవంబర్ 15 ప్రభాతవార్త**



రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మంగళవారం యండపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి రాకతో ఊరూర ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. సంక్షేమ అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానికం నిండు మనుసుతో ఆశీర్వదిస్తోంది. పించన్‌లు నుంచి ఫీజులు దాకా ఇళ్ల పట్టాల నుంచి అమ్మఒడి వరకు మూడేళ్లలోనే 98 శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే సందర్శించిన ప్రతి గడపలో ప్రజలను పేరు పెట్టి మరీ పలకరిస్తూ ముందుకు సాగుచున్నారు. బోయపల్లెలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి వెంకటేశ్వరరెడ్డి, మండల బీసీ నాయకులు పల్లపురమేష్, డిఎస్‌డివో మల్‌రెడ్డి, వైఎస్ఎంపిపి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోలు రఘురామరెడ్డి, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకటనరసింహారెడ్డి, దివాన్, రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అమర, రామాంజులు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు దూరం



మాట్లాడుతున్న జిల్లా రవాణాశాఖ కమీషనరు మీరాప్రసాద్

**పులివెందుల, నవంబరు 15, ప్రభాతవార్త :**

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు దూరం అవుతాయని జిల్లా రవాణాశాఖ కమీషనరు మీరాప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎవరైనా గాయపడితే గాయపడిన పడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు ముందుకు రావాలన్నారు. వెంటనే వారి వాహనాల్లో ఆసుపత్రికి తరలించవచ్చన్నారు. కొన్ని జాగ్రత్తలు మనం పాటిస్తే ప్రమాదం జరిగినా కూడా మనం కాపాడుకోవచ్చన్నారు. క్షతగాత్రులను కాపాడిన వారికి రవాణాశాఖ తరపున ప్రోత్సాహ బహుమతులు, నగదు, ప్రశంసాపత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. లైసెన్సు కార్డుల కొరతను అధిగమించేందుకు పీడీఎఫ్ ద్వారా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఎంవీఐ ప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేయాలి

### ప్రైమరీ సెక్టార్ల అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు



**కడప, నవంబర్ 15 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని. కలెక్టర్ విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో కలెక్టర్ విజయ్ రామ రాజు అధ్యక్షతన అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ పరిధిలో జిల్లాలో విస్తృత సాగుబడిని పెంచడంతో పాటు అధిక దిగుబడులను సాధించేలా యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రతి రైతు కూడా సాగుచేసే పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ చేయించాల న్నారు. ఆయా వ్యవసాయ, ఉద్యాన పంటలకు అవసరమైన సూక్ష్మ పోషక, ఖనిజ దాతువులను క్రమపద్ధతి ప్రకారం అందించేలా రైతులకు అవగాహనా పెంచాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని ఆర్బికేల ద్వారా.. వ్యవసాయ, ఉద్యాన రంగ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్బికేలలో సంబందిత సిబ్బంది హాజరు నమోదు, పోస్టుల ఖాళీలు, భర్తీ చేసిన పోస్టుల వివరాలపై కలెక్టర్ సమీక్షించారు. ఏపిఎంఐపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సన్న చిన్నకారు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నారని అందుకు అనుగుణంగా సంబందిత శాఖల అధికారులు పలు సూచనలు, సలహాలు అందించాలన్నారు. పశు సంవర్ధక శాఖలో వైద్యులు మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అంతేకాకుండా అన్ని పశువైద్యశాలల్లో పశువులకు సంబంధించి అన్ని రకాల వ్యాధులకు వైద్యం స్థానికంగానే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆసుపత్రిలోను కనీస, మౌలిక వసతులను కల్పించనున్నట్లు.. అందులో భాగంగానే.. స్త్రీ పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా.. రైతులకు సీజన్ల వారీగా అవసరమైన అన్ని రకాల ఎరువులను, పెస్టిసైడ్స్ ను అన్ని ఆర్బీకేల పరిధిలో అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్ల నిర్మాణ పనులను, అలాగే మార్కెటింగ్ గిడ్డంగుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కేంద్ర సహకార సంఘాలు మరింత బలోపేతం చేసేందుకు సహకార శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల లక్ష్య సాధన కోసం.. సంబందిత బ్యాంకు కంట్రోలర్లు సంబంధిత అధికారుల సమన్వయంతో.. చిత్తశుద్ధితో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, హార్టికల్చర్ జిల్లా అధికారి మైకేల్ రాజీవ్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారదా, ఏపీఎంఐపీ పీడి రవీంద్రారెడ్డి, మార్కెటింగ్ శాఖ ఎడి హిమశైల, డిసిఒ సుభాషిణి, ఎల్డిఎం దుర్గాప్రసాద్, వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధికి పెద్దపీట వేసిన జగనన్న

### ఎమ్మెల్యే కొరముట్ల



**చిట్వేలి, నవంబరు 15 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి నవరత్నాలను అమలుపరిచి వారి అభివద్ధికి పెద్దపీట వేశారని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం చిట్వేలి మండలం పోలోపల్లి సచివాలయ పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కొరముట్లకు స్వాగతం పలికారు. తొలుత అనారోగ్యంతో ఉన్న ఎం.గొల్లపల్లికి చెందిన వైసిపి నాయకులు కొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలోపల్లె సర్పంచ్ సంగరాజు వెంకటసుబ్బమ్మ, ఎంపిటిసి కృష్ణయ్య ఆధ్వర్యంలో పత్తిగుంటవారిపల్లె హరిజనవాడ, పోలోపల్లె, ఎస్‌టికాలనిలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పేరు పేరున పలుకరిస్తూ వైసిపి ప్రభుత్వంలో వారు పొందిన పథకాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షంతో వీధిలో నిలిచి ఉన్న నీటిని యుద్ధప్రాతిపదికన యంత్రంతో తొలగించి సిమెంట్ రోడ్డు నిర్మించాలని గ్రామ సర్పంచ్‌కు సూచించారు. రాత్రి మాలేమార్పురం సర్పంచ్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బిసి కాలని, అరుంధతివాడల్లో పర్యటించి పింఛన్లు, అమ్మఒడి, విద్యాదీవెన, చేయూత, ఆసరా తదితర పథకాల గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకుంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, ఎ ంపిపి చంద్ర, వైసిపి జిల్లా జాయింట్ సెక్రటరి దేవరాజు, చంద్రశేఖర్‌రాజు, మధుసూదన్‌రాజు, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, ప్రభాకర్, మైనార్టీ నాయకులు గులాంబాషా, సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తహశిల్దారు మురళీకృష్ణ, ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ : డిఈవో



**పీలేరు, నవంబరు 15ప్రభాతవార్త**

నాడు-నేడు రెండో దశ పను లను త్వరితగతిన ప్రారంభించాలని అన్న మయ్య డీఈఒ రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కోటపల్లె జడ్పీ బాలి కోన్నత పాఠశాలను ఆకస్మికంగా తర గతులను పరిశీలించారు. 10వ తరగతి జీవశాస్త్రం క్లాస్ జరుగుతుండగా విద్యా ర్థులు పరిజ్ఞానాన్ని పరీక్షించారు. పర్యావరణం గురించి పిల్లలకు పాఠాలు బోధిం చారు. ఉపాధ్యాయులు తరగతులకు వెళ్లే ముందు విద్యార్థులకు అర్థ మయ్యేటట్లు బోధించడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశమై నాడు-నేడు రెండో దశ పనులు ఆలస్యమైనందువల్ల దశ దిశ నిర్దేశం చారు. నాడు-నేడు పనులు ఆలస్యమవడానికి కూలీలే కారణం అని చెప్పడంతో వేరే కూలీలను ఉపయోగించుకోవాలని హెచ్ఎం పద్మావతికి సూచనలు సలహా లు ఇచ్చారు. సిబ ంది విధుల్లో అలసత్వం వహించరాదన్నారు. కార్యక్రమంలో బో ధనా సిబ్బంది కష్ణవేణి, లక్ష్మీదేవి, రవీంద్ర, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, అరుణ కుమార్, రెడ్డిరాణి, నాగ రాజ, సుప్రజ, శైలజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కడప, అన్నమయ్య జిల్లాల పర్యటన నిమిత్తం కడపకు విచ్చేసిన రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు స్వాగతం పలికిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష తదితర వైసిపి నాయకులు

## మల్లయ్యకొండ ప్రముఖ క్షేత్రమే లక్ష్యం

### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

**తంబళ్లపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెకు సమీపంలో ని మల్లయ్యకొండను ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవా రం ఆయన తన స్వగృహంలో టూరిజం, అటవీ పంచాయతీరాజ్, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే మల్లయ్యకొండకు రోడ్డు సౌకర్యం, ఆలయ పునర్నిర్మాణ ఏర్పాటు కావడంతో వవేలాదిగా భక్తులు తరలివస్తున్నారని వారి సౌకర్యార్థం పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్ నిర్మాణం జరుగుతున్నట్లు చెప్పారు. దీంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్ర ఏర్పాటుపై టూరిజం ఎండీ శనివారం రానున్నారని వారితో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ షబీబ్, పంచాయతీరాజ్ ఎస్ఈ సురేష్‌బాబు, డీఈ విజయ్‌మోహన్, బీసీ సంక్షేమాధికారి సందప్పలతో ఎమ్మెల్యే సచివాలయ వ్యవస్థ పటిష్టంతో పాటు అభివృద్ధి పనులు వెనకబడిన వర్గాల అభివృద్ధి పనులు వెనకబడిన వర్గాల అభివృద్ధి వారి సంక్షేమం కోసం సహకరించాలని కోరారు. ఆయన వెంట మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయండి



వార్త IIవ పేజీలో

## తంబళ్లపల్లె ఉపాధి హామీ గ్రామసభ అలా.. ముగించారు

### - 22.48 కోట్ల పనులకు లక్ష రికవరీ - ఆరు పంచాయతీలు క్లీన్‌చీట్

**తంబళ్లపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో 2020-21, 22 ఆర్థిక సంవత్సరాలకు చెందిన ఉపాధి హామీతో పాటు 8 శాఖలలో జరిగిన పనులపై మంగళవారం జిల్లా పీడీ మద్దిలేటి ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. మండలంలో ఈ 2 సంవత్సరాలకు గాను రూ.22,48,33,649 పనులు జరగగా గ్రామ సభ విచారణ అనంతరం రూ.1,07,588 రికవరీకి ఆదేశించారు. ఉదయం నుంచి పీడీతో పాటు ఏపీడీ నందకుమార్‌రెడ్డిలు మండలంలోని 19 పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీతో పాటు పీఆర్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, సర్వశిక్ష అభియాన్, ఫారెస్ట్ హౌసింగ్, సెర్ప్, పశుసంవర్ధకశాఖ పనులపై కూలంకషంగా గ్రామ సభలో విచారణ జరిపారు. ఉపాధి హామీలో 1182 పనులు, పీఆర్‌లో 212, ఆర్‌డబ్ల్యూఎస్‌లో 28, సెర్ప్‌లో 7, ఫారెస్టులో 3, సర్వశిక్ష అభియాన్‌లో ఒక్క పని జరిగిన పనులపై అధికారులు సంబంధిత ఉపాధి హామీ సిబ్బంది అధికారులు, ఇంజినీర్ అసిస్టెంట్లతో విచారణ జరిపారు. ఇందులో కూలీలకు రూ.15,77,89,116 పనులు, మెటీరియల్‌కు రూ.6,70,44,603 ఖర్చు చేసినట్లు రికార్డుల్లో గుర్తించారు. పలుచోట్ల నాటిన మొక్కలు లేకపోవడంతో ఉపాధి కూలీలు చేసే పని వద్ద జీపీఎస్‌లో కూలీల ఫొటోలు పెట్టకపోవడంతో పాటు చిన్న చిన్న సమస్యలు అధికారులు గుర్తించి మరోసారి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. కాగా మండలంలోని గోపిదిన్నె, కన్నెమడుగు, కుక్కరాజుపల్లి, జుంజురపెంట, ఆర్.ఎన్.తాండా, పంచాలమర్రి పంచాయతీలు క్లీన్‌చీట్‌గా నిలిచాయి. అనంతరం పీడీ మద్దిలేటి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో జాబ్ కార్డులు తక్కువ శాతం ఉండడంపై తీవ్రంగా ఆగ్రహించారు. వారంలోగా వంద శాతం జాబ్ కార్డులు అప్‌లోడ్ చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లను హెచ్చరించారు. ఆధార్‌కార్డు సీడింగ్ పేరామీట్, సమస్యలతో పాటు ఉపాది పనులు జరిగే చోట అటెండెన్స్‌తో పాటు కూలీల ఫొటోలు ఖచ్చితంగా ఉండి తీరాలని సూచించారు. ఈ గ్రామ సభలో ప్రాజెక్టు ఎగ్జిక్యూటీవ్ నాగేశ్వర, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఎస్ఆర్‌పీ సూర్యచక్రం, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఏపీఓ మాధవీ, సర్పంచ్‌లు సినిమా నీలు మైనుద్దీన్, సుధాకర్‌రెడ్డి, చిన్నరాయుడు, ఏఈలు అశోక్, అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామం ప్రగతికి సోపానం



కురబలకోట, నవంబర్ 15 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలో మారుమూల గ్రామ పంచాయితీ చింతమాకుల పల్లె అన్ని విధాలుగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తొంది. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో వివిద అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆ గ్రామ సర్పంచ్ కోళ్ళ విమలమ్మ, వాసుదేవరెడ్డి తెలిపారు. గ్రామ సచివాలయ భవనం రూ.40లక్షలతో, ఆర్బీకే సెంటర్ రూ.20లక్షలతో నిర్మించామన్నారు. చింతమాకులపల్లె, నార్లమపల్లెలో రూ.5లక్షలతో సిసిరోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. అప్పనాయనిపల్లె, జెల్లావారిపల్లెలో రక్షిత నీటి పథకాలకు రూ.4.60 లక్షలు తెట్టు నుంచి పులుసుగుంగల మిట్టమ్రి వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ.4.50కోట్లు ఖర్చు చేశారు. వేపలపల్లె, ఆరోగ్యపురం, జల్లావారి పల్లె, చింతమాకుపల్లెలకు రూ.5కోట్లతో లింకురోడ్లు వేయించడం జరిగిందన్నారు. నార్లపల్లెకు 2కిలోమీటర్ల సిసిరోడ్లును కోటిరుపాయలతో వేయించాలన్నారు. నాడునేడు పథకం కింద చింతమాకులపల్లె నార్లపల్లెలో రూ.2కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, కిచన్ రూమ్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 60మందికి వైఎస్ఆర్ పించన్లు మంజూరు చేయించామన్నారు. ఇండ్లులేని వారికి పక్కాగృహాలు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు.

## వసతులు లేని డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 15, ప్రభాతవార్త:

మౌలిక వసతులు లేని ఎస్‌డీహెచ్ ఆర్, వీరభద్ర డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు కడప నగరంలోని డిగ్రీ కళాశాల ఆర్‌జేడీ రామ లింగారెడ్డికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి యశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటిలోని ఎస్‌డీహెచ్‌ఆర్ సుండుపల్లిలోని వీరభద్ర డిగ్రీ కళాశాలలో యూజీసీ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల దగ్గర నుంచి అధిక ఫీసులు వసూలు చేస్తూ కనీస వసతులు కూడా కల్పించడం లేదని డిగ్రీ కళాశాలలు నడుపుతున్నా రన్నారు. ఆటస్థలం, ల్యాబ్‌లు, సరైన లెక్చరర్లు లేరని వెంటనే ఈ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయి, చరణ్ పాల్గొన్నారు.

## వేమనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని అంజాద్‌బాషకు వినతి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 15, ప్రభాతవార్త:

రాయలసీమ ప్రజలను అవమాన పరుస్తూ వైవీయూలోని వేమన విగ్రహాన్ని తొలగించడంపై వైవీయూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మరియు మైనార్టీ మంత్రి అంజాద్‌బాషాను వైవీయూ పూర్వ విద్యార్థి పీడీ ఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. అంకన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకులు స్వరూప్‌తేజలు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవీ యూ అధికారులు ఉద్దేశ పూర్వకంగానే వేమన విగ్రహాన్ని తొలగించారని గతంలో వేమన విగ్రహం యూనివర్శిటీకి మధ్య లో హుందాగా ఉన్నదని, అయితే ప్రభుత్వ మెప్పు పొందేందుకని వేమన విగ్ర హాన్ని తొలగించి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీనికంతటికి కారణమైన వైవీయూ వీసీ సూర్యకళావతిని రీకాల్ చేయాలని, అందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, గవర్నర్‌కు సిఫార్సు చేయాలని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాను కోరారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానని తెలిపారు.

## శ్రీ చైతన్య బాలికల హవా




మదనపల్లెక్రైం, నవంబర్ 15 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు నృత్య ప్రద ర్శనలో మొదటిస్థానం సాధించారు. శ్రీచై తన్య స్కూల్‌లో చదువుతున్న బి.యాశిక బాలల దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరిగిన నృత్యప్రదర్శన పాల్గొని మొదటి స్థానం సాధించారు. మరో విద్యార్థి జి.శిశిర తమిళనాడులోని కొయంబత్తూర్ పివిజి మహల్‌లో జరిగిన కరాటే పోటీల్లో మొదటిస్థానంలో సాధించింది. వీరిని ఏజిఎం శ్రీనివాసులు, ఆర్‌ఐ శ్రీధర్, ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

## కరాటేలో శ్రీజ్ఞానాంభిక విద్యార్థుల ప్రతిభ



మదనపల్లెక్రైం, నవంబర్ 15

ప్రభాతవార్త :

ఎస్‌వి యూనివర్శిటి వారు నిర్వహించిన ఇంటర్ కొలిజియేట్ కరాటే పోటీల్లో మదనపల్లె శ్రీజ్ఞానాభింక కళాశాల కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. మంగళవారం స్థానిక కళశాలలో కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 14న ఎస్‌వి యూనివర్శిటి పరిధిలో 250మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాలొనగా తమ కళాశాలకు చెంది న చాణక్యప్రసాద్ బంగారు పతకం, మహమ్మద్, ఫారుక్‌లు వెండి పతకాలు సాధించారన్నారు. అనంతరం ప్రతిభ కన పరచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ రమాదేవి, పీడి శరత్నాయక్‌లు అభినందించారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త :



బద్వేలు మండల పరిధిలోని బోవిళ్ళ వారిపల్లెకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యా యుడు కీ॥శే॥ సానపురెడ్డి గోపాల్ రెడ్డి భార్య నాగ ఓబులమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితీష్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ రంతు, టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రాంబాబుతో పాటు పలువురు నాయకులు మృతురాలు భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు సానపురెడ్డి రామ గోపాల్ రెడ్డి, రాధాకృష్ణా రెడ్డిలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నేడు అయ్యప్ప స్వామి పడిపూజ

బ్రహ్మంగారి మఠం, నవంబరు 15 ప్రభాతవార్త :

బ్రహ్మంగారి మఠంలోని మాడ వీధులలో బుధవారం శ్రీశ్రీశ్రీ హరహర సుత అయ్యప్ప స్వామి 7వ పడిపూజ మహిళామూర్తులచే లక్షార్చన కార్యక్రమం గ్రామ పెద్దల సహకారంతో జరుగనున్నట్లు అయ్యప్ప స్వామి కమిటీ వారు తెలిపారు. బుధవారం ఉదయం గణపతి పూజ, కలిశ పూజ, గణపతి హోమం, మధ్యాహ్నం అయ్యప్ప స్వామితీర్థ ప్రసాదాల వినియోగం, అన్నదాన కార్యక్రమం జరుగునని వారు తెలిపారు. సాయంత్రం శ్రీ హరహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ, నరసరావుపేట కుమారగురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందంచే భజన కార్యక్రమం జరుగునని, కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పూర్వపు పీఠాధిపతి వీరబోగ వసంత వేంకటేశ్వర స్వామి వారి పెద్ద కుమారుడు వెంకటాద్రి స్వామి, శ్రీ ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతులు శ్రీ శివకుమార స్వామి, శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి పాల్గొంటున్నారని, రాయలసీమలోని గురుస్వాములకు సన్మానం ఏర్పాటు చేశారు.

## గ్రంథాలయమే నేటి విద్యార్థులకు దిక్సూచీ

తంబళ్లపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:



నేటి ఆధునిక యుగంలో విద్యార్థులకు గ్రంథాలయమే ఓ దిక్సూచీ అని సర్పంచ్ నీలూ మైనుద్దీన్ సూచించారు. మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆమె సరస్వతి చిత్రపటానికి పూజలు నిర్వహించి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించింది. పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించింది. విద్యార్థులు విధిగా గ్రంథాలయాల్లోని ప్రసిద్ధ గ్రంథాలు, కథలు, కవిత్వాలు నేటి పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదివి ఆకలింపు చేసుకోవాలన్నారు. కోఆప్షన్ మెంబర్ జమాల్‌బాషా మాట్లాడుతూ నేటి విద్యార్థులకు గ్రంథాలయాలు పుస్తక బాంధాగారాలని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడలు, ఆధునిక పరిజ్ఞానం పెంపొందిం చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత పుస్తక పఠనం గావిం చారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జిలానీబాషా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొగిలి ఈశ్వరయ్య, రామలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట గ్రందాలయలో పుస్తక ప్రదర్శన



ఒంటిమిట్ట, నవంబర్15

ప్రభాతవార్త:

గ్రందాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా రెండవరోజు మంగళవారం విద్యార్థులకు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సాయి బారతి పాఠశాల విద్యార్దులు పుస్తక పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాయక్ పద్మజ, గ్రంధాలయ ఆధికారి సుధాకర్, విద్యార్దులు పాల్గోన్నారు.

## టిడిపి సీనియర్‌నాయకుడు పెంచలయ్య తల్లి మృతి

ఒంటిమిట్ట, నవంబర్15, ప్రభాతవార్త:



రాజ ంపేట టిడిపి సీనియర్‌నాయకుడు మెదుగుల పెంచలయ్య మాతృ మూర్తి శేషమ్మ (95) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఒంటిమిట్టకు చెందిన పెంచలయ్యకు రాజంపేటలో విద్య సంస్దలువున్నాయి. శేషమ్మ మృతి చెందడంతో రాష్ట్ర కల్లుగీత కార్మికుల కోఆపరేటీవ్‌కార్పొరేషన్ మాజీ డైరక్టర్ కోమరా వెంకటనరసయ్య సంతాపం తెలిపారు. ఆలాగేపలువురు టిడిపి నాయకులు విచ్చేసి సంతాపం తెలియజేశారు.

## మాల మహాసేన సమావేశాన్ని విజయవంతం చేయాలి



బద్వేలు రూరల్, నవంబరు 15

ప్రభాతవార్త :

సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ మాల మహాసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఏలూరులో ఈ నెల 18వ తేదీన 26 జిల్లాల నుండి మాల మహాసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి అన్నారు. స్థానిక మాల మహాసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో జనాభాలో అత్యధిక శాతం మాలలు ఉన్నారని, సంక్షేమానికి అండగా ఉండాలని ఏలూరులో జరిగే మాల మహాసేన సమావేశంలో మాల మహాసేన భవిష్యత్ కార్యాచరణ మరియు సూచనలు చేయడం జరుగుతుందని మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగ రవి కుమార్ నాయకత్వంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వనం నరసింహులు, జకరయ్య, వెంకట రమణ, రమణయ్య, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో వన భోజనాలు శ్రేయస్కరం

### 20న ఆర్యవైశ్య వన భోజన మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

బద్వేలు అర్బన్, నవంబరు 15

ప్రభాతవార్త :



మాట్లాడుతున్న ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు.

పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి సారిగా కార్తీక మాసం పురస్కరించుకొని ఈ నెల 20వ తారీఖున ఆదివారం ఆర్య వైశ్య వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు పట్టణంలో ఉన్నటువంటి సుమారు 1300 ఆర్యవైశ్య కుటుంబాలకు అనుకూలంగా ఒకే చోట వన భోజనాలు చేయుట కొరకు నెల్లూరు రోడ్‌లోని సత్యా టౌన్‌షిప్ వెంచర్‌లో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్ బాబు, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, యంపి ఫర్నీచర్ అధినేత సునీల్ కుమార్, వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణతో పాటు పలువురు ఆర్యవైశ్య వన భోజన మహోత్సవంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో అన్ని సామాజిక వర్గాల వారి వన భోజన మహోత్సవం మాదిరిగానే నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో బద్వేలు మరియు చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్నటువంటి ఆర్యవైశ్య ప్రజలందరు కూడా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సందర భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్య వన భోజన మహోత్సవ కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.

## వాలంటీర్లచే ఎరువుల పంపిణీ

నిమ్మనల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

రైతులకు ఎరువులు పంపిణీ చేసేందుకు సంబంధిత గ్రామ పంచాయితీల నుంచి ప్రతి ఆర్‌బికే కేంద్రానికి ఒక వాలంటీర్‌ను నియమించినట్లు వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో 12 గ్రామ పంచాయితీల్లోని 12 ఆర్‌బికే కేంద్రాల్లో కలెక్టర్ ఆదేశాల ప్రకారం వాలంటీర్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. వీరు రైతులకు అవసరమైన ఎరువులను తెప్పించి ఆర్‌బికే కేంద్రాల్లో రాయితీలో పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## తవళం శివాలయంలో బ్రాహ్మణులు

నిమ్మనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

కార్తీకమాసం సందర్భంగా మంగళవారం నిమ్మనల్లె మండలం తవళం శివాలయంలో బ్రాహ్మణులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా తమ కులాల గురించి సంఘ నాయకులు చర్చించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాలకు చెందిన బ్రాహ్మణులు వచ్చారు. అనంతరం భోజన ఏర్పాటు చేశారు.

## జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డిని సన్మానించిన నాయీబ్రాహ్మణులు

వేంపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త



వేంపల్లె నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డిని మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈయన జిల్లా ఆహార సలహా మండలి సభ్యునిగా ఎన్నికైనందున రవికుమార్‌రెడ్డిని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రత్నం, సభ్యులు రామ కృష్ణ, శేఖర్, రామాంజనేయులు, బాబు, సుధాకర్, సిద్దయ్య, రమేష్, చింత కుంట సుబ్రహ్మణ్యం, కె.గంగయ్య, కె.రాము పాల్గొన్నారు.

## దళితుల భూములు లాక్కోవడం దుర్మార్గం : సిపిఐ

గోపవరం,నవంబర్ 15 ప్రభాతవార్త;



జగనన్న స్మార్ట్ సిటి కోసం దళితుల భూములు లాక్కోవడం దుర్మార్గం అని సిపిఐ జిల్లా కార్యవర్గపు సభ్యులు వీర శేఖర్ అన్నారు.మండలంలోని బద్వేలు నెల్లూరు ప్రదాన రహదారికి సమీపానున్న గోపవరం పంచాయితీలోని జడ్‌హెచ్ డిసి భూములను మంగ్లవారం ఆపార్టీ బృందంతో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 60 70 సంవ త్సరాలక్రితం దళితులు గిరిజనులు వారి అభివృద్ధికోసం భూము లను కేటాయిం చారన్నారు. ఉన్న ఫలంగా వారి భూములు లాంక్కోవడం దారుణమైన విషయ మన్నారు. విషయంలో బాదిత దళితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేసా రు. ఈ విషయం పైన ప్రజా ప్రతినిదులు పరిశీలించి నాయ్యం చేయకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామన్నారు. బాదిత దళితులు జిల్లా ఉన్నతాధి కారులకు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏరి యా కార్యదర్శి జకరయ్య, సహాయ కార్యదర్శి చంద్రమోహన్‌రాజు, పట్టణ కార్య దర్శి బాలు, పెంచలయ్య, వెంకటరమణ, పివి రమణ, సభ్యులు పాల్గొన్నారు.

## శతాబ్ది వృద్ధుడు మృతి

### -నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం.నవంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డి గారిపల్లెలో చెందిన బొమ్మిశెట్టి బుద్దయ్య (102) మృతి చెందాడు. బుద్దయ్య కొద్దిరోజులుగా అనారోగ్యం పాలై వయోభారంతో మృతి చెందినట్లు బందువులు తెలిపారు. బుద్దయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మాజీ శాసన సభ్యుడు గడికోట మోహన్ రెడ్డి, ఓబుల్‌రెడ్డిగారిపల్లెకు వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. మండలంలో వంద సంవత్సరాలు పై బడి జీవితాన్ని అనుభవించిన బుద్దయ్య గురించి చర్చించుకుంటున్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయి

రాయచోటి.నవంబర్ 15



ప్రభాతవార్త

గ్రంధాలయాలు ప్రజలకు విజ్ఞానాన్ని, వికాసాన్ని అందిస్తాయని గ్రంధాలయ అధికారి జయభరత్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎ రైటింగ్, చిత్రలేఖనం పోటీలు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంధాలయం నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి గ్రూప్-1, గ్రూప్-2 బుక్స్, దేవతా మూర్తుల చరిత్రలు, జనరల్ నాలెడ్జ్, నీతికథలు, ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్, ప్రదర్శనలో ఉంచామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్ ఉపాధ్యక్షులు హరీచంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీచంద్ మాట్లాడుతూ గ్రంధాలయాలు విద్యార్థిని విద్యార్థులకు మంచి విజ్ఞానాన్ని వికాసాన్ని అభిరుచిని కలుగజేస్తాయన్నారు. గ్రంధాలయాలను ప్రతి ఒక్కరు తీరిక సమయంలో వినియోగించుకోవాలని వారు కోరారు.

## నాడునేడు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### -విద్యలో క్రీడలను మరింత భాగస్వామ్యం చేయాలి

### -ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి.నవంబర్ 15 ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గంలో నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యలో క్రీడలు మరింత భాగ స్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. మంగళవా రం ఎండపల్లి సచివాలయం భవనంలో నియోజకవర్గం గంలోని అన్ని మండలాల ఎంపిడివోలు, ఎంఈవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల విలీనంపై ఆరాదీశారు. నాడునేడు 2వ విడత పనులపై మండలాల వారిగా సమీక్షించారు. ఏప్రిల్, మే మాసాలలోగా పనులు పూర్తి చేసి పాఠశాల పున :ప్రారంభం రోజున శిలాఫలకంతో ప్రారం భించేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని 5మో డల్ స్కూల్స్, 6 కస్తూరిబా పాఠశాలల బలోపేతానికి చర్య లు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరయిన పనులను ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసి వెంకటేశ్వర రెడ్డి, ఎంపిపిలు జయపాల్ రెడ్డి, మిట్టపల్లె యదుబూషణ్‌రెడ్డి, మండల బీసి నాయకుడు పల్లపు రమేష్, పోలు రఘురామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీలకు రూ.40 లక్షలతో కంప్యూటర్లు కొనుగోలు చేస్తాం

### శ్రీకాళహస్తిలో గ్రంథాలయ భవన నిర్మాణానికి 1.09 కోట్లు

బి. కొత్తకోట, నవంబర్ 15

ప్రభాతవార్త :



ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 71 శాఖా గ్రంధాలయాలలో కంప్యూటర్లు ఏర్పాటు కోసం కంప్యూటర్‌ల కొనుగోలుకు రూ,, 40 లక్షలు కేటాయించడం జరిగిందని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు యన్. మధుబాల తెలిపారు. మంగళవారం ఆమె బి.కొత్తకోట శాఖా గ్రంధాలయాన్ని పరిశీలించారు. 55 వ జాతీయ గ్రంధాలయాల వారోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు. పాఠకులతో , విద్యార్థునిలతో గ్రంథాలయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువత, గ్రంథాలయాలను బాగా సద్వినియోగం చేసుకొని, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలో గ్రంథాలయాలలో గ్రేడ్ 1 గ్రేడ్ 2 గ్రంథాలయాలను కంప్యూటరీకరణ చేయడం జరిగిందన్నారు. మిగిలిన గ్రంథాలయాలను కూడ కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.శ్రీకాళహస్తి లో రూ,, 1.09 కోట్లతో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. చిత్తూరు లో జిల్లా శాఖా గ్రంథాలయాన్ని నూతనంగా నిర్మించడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బి.కొత్తకోట సింగిల్ విండో ప్రెసిడెంట్ తిరుమల అమర్ నాథ్, హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాము రెడ్డి, ఎంఇఓ రెడ్డి శేఖర్ , జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు శశికళ, స్థానిక గ్రంథాలయ అధికారి తులసినాయక్, బి.కొత్తకోట మాజీ సర్పంచ్ మాలిక్, స్థానిక వైసిపి నాయకులు ఫయాజ్, మధుకర్ రెడ్డి, విద్యార్తినిలు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పంచే బాంధాగారాలు గ్రంథాలయాలు

కడప కార్పొరేషన్, నవంబరు 15,

ప్రభాతవార్త:



మందిరానికి రోజు వెళ్లి దైవాన్ని దర్శించుకునే విధంగా గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదివే అలవాటు దినచర్యలో భాగం చేసుకోవడం ఉత్తమైనదని కడప జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే బాంధాగారాలని పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలో జయనగర్ కాలనీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పాఠ్యపుస్తకాలతో పాటు నవలలు, సాంస్కృతిక పుస్తకాలు, విజేతల జీవిత చరిత్రలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర వంటి పుస్తకాలు చదువుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ మహ్మద్ ఆజాద్, జిల్లా గ్రంథాలయ సెక్రటరీ అమీరుద్దీన్, ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే



దువ్వూరు, నవంబరు 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 48 గ్రామాల్లో మంగళవారం నుంచి కుష్టువ్యాధి గ్రామస్థుల గుర్తింపుపై సర్వే మొదలైనట్లు వైద్యాధికారులు డా.సమీరా, డా.సురేష్ బాబులు తెలిపారు. స్పర్శలేని పొడలు, మచ్చల గుర్తింపు కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో గుర్తిస్తారన్నారు. ప్రతి రోజు ఆశా కార్యకర్త ఒక వాలంటరీతో కలిసి రోజుకు 20 కుటుంబాలు పరిశీలించి గుర్తించడం జరుగుతుందన్నారు. అనుమానిత కేసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపడం, అక్కడ వైద్యులు పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బయనపల్లె గ్రా మంలో ఆరోగ్య విస్తరణాధికారి శివరామయ్య, సూపర్‌వైజరు మునిస్వామి, గుడిపాడు నందు మురళీధర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు. చిన్నసింగనపల్లె సచివాలయంలో డా.సమీరా ఆధ్వర్యంలో కుటుంబ డాక్టర్ విధానాన్ని నిర్వ హించారు. ఇక్కడ 41 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సౌభాగ్యలక్ష్మి, మేరీ సువర్ణ, విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసిటి ఛార్జీల దోపిడి అరికట్టాలి: సిపిఐ

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 15

ప్రభాతవార్త:



ఆర్టీసి బస్సులను ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ, అద్దె బస్సులు ఎక్కువై ప్రజల నుండి అధిక వసూలు చేయడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ప్రసాద్‌రావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే 2000 పైబడి బస్సులు ఉన్నాయని, మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి బస్సులకు అనుమతివ్వాలని ఆలోచన చేస్తుందన్నారు. దీని వలన పూర్తిగా ఆర్టీసి ప్రభుత్వ బస్సులు కనుమరుగై ప్రైవేటు అద్దె బస్సులు ఎకు వైతాయని, అదనపుగా వసూలు చేస్తున్న డబ్బులు ప్రభుత్వానికా లేక దళారులకా అన్న విధంగా ప్రజల నుండి దోపిడి చేయడం చాలా దారుణమన్నారు. తక్షణమే ఆర్టీసి ఛార్జీలు తగ్గించని యడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పోరుమామిళ్ళలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 15ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండల పరిధిలోని గానుపెంట గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక నేతలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం హయాంలో ఇప్పటి వరకు వారికి ఎంత మేర లబ్ది చేకూరిందనే అంశాలను వివరించారు. ఆ గ్రామంలో ఏమైన సమస్యలుంటే వారిని అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి స్టేట్ సెక్రటరీ నాగార్జునరెడ్డి, పోరుమామిళ్ళ మండలం జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపిలు సిఎం బాష, చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, గానుగపెంట పంచాయతీ సర్పంచ్ వీరభద్రయ్య, ఆర్‌ఐ సింధుజ, మండల కో-అప్షన్ నెంబర్ అల్లా, పోరుమామిళ్ళ మండలంలోని అధికారులు, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, వార్డు నెంబర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రమేష్‌కుమార్ రెడ్డిపైన పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలి

### -టిడిపి మైనార్టీ మహిళానేతలు

రాయచోటి.నవంబర్ 15

ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డిపై అక్రమంగా బనాయించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు ఎత్తివేయాలని టీడీపి మైనార్టీ మహిళా నేతలు కోరారు. రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజంపేట పార్లమెంటరీ మహిళా ఉపాధ్యక్షురాలు మస్తాన్‌బీ, రాయచోటి పట్టణ మహిళా అధ్యక్షురాలు సోసియా, షమీమ్, హసీనాలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి కుటుంబం మచ్చలేని నాయకుడుగా ఎదుగుతూ బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా ఉంటూ వారి సొంత ఆస్తులను కూడా లక్కిరెడ్డిపల్లెలో మైనార్టీల అవసరాలకు ఉచితంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. దళితులకు ఇచ్చిన అట్రాసిటి చట్టాన్ని తప్పుదారిలో ఉపయోగిస్తున్న వైసిపి నాయకులు కు తగిన బుద్ధి దళితులే తప్పకుండా చెబుతారన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలపై పూర్తి నమ్మకం ఉందని అక్రమ కేసులు పెట్టిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుని రమేష్‌కుమార్ రెడ్డి పేరు తొలగించాలన్నారు. లేనిఎడల ముస్లీం మహిళలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

**ఆర్ఆర్ కుటుంబం దళిత బాంధవులు**



సుధీర్ఘ రాజకీయ కుటుంబం అయిన ఆర్ఆర్ కుటుంబీకులు దళిత బాంధువులని రాష్ట్ర గిరిజన నాయకులు మిట్టే నాయక్, ఎంఆర్ పిఎస్ నాయకులు రామక్రిష్ణలు పేర్కొన్నారు. మంగళవారం ఆర్ఆర్ కళాశాలలో వారు మాట్లాడుతూ ఆర్ ఆర్ కుటుంబీకులు చిల్లర రాజకీయాలు చేయరని పదవులు ప్రభుత్వాలు శాశ్వితం కాదని పదవులు కన్నా లేకపోయినా ఆర్ ఆర్ సోదరులు ప్రజల సేవలకు అంకితమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర ్పంచులు చిన్నపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, టీడీపి నాయకులు డాక్టర్ రామచంద్రారెడ్డి, వీరరాఘవులు, శివప్ప నాయుడు, రామాంజులురెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకరనారాయణ, వెంకటరమణ, కృష్ణారెడ్డి, మైనార్టీ యువనాయకులు జక్రియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞానాన్ని అందించే దేవాలయాలు

వీరబల్లి.నవంబర్ 15 ప్రభాతవార్త



గ్రంధాలయ వారోత్సవాలు వీంబల్లి శాఖ గ్రంధాలయం నందు నవంబర్ 14 నుంచి 20 వరకు జరుపబడుతాయి. అందులో భాగంగా 15వ తేదీనం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినారు. ఈ ప్రదర్శన యందు గ్రూప్-1, గ్రూప్ -2 బుక్స్ దేవత మూర్తులు చరిత్రలు, బుక్స్ జనరల్ నాలెడ్జ్ నీతి కథలు బుక్స్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్ కాంపీటీషన్ బుక్స్ యోగా హెల్త్ బుక్స్ అన్ని ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శన యందు వీరబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు వారు తాతిరెడ్డి సారు తెలుగు సారు గ్రంధాలయాలు గురించి తెలియజేస్తూ గ్రంధాలయ విజ్ఞానాన్ని అందించే దేవాలయాలని వాటిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగ పరుచుకుని జ్ఞానసంపదను పెంపొందించుకోవాలని అన్నారు. గ్రంధాలయ అధికారి రెడ్డిశేఖర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలు 20 వరకు జరుపబడుతాయని ఎస్సే రైటింగ్ చిత్ర లేఖనం పోటీలు నిర్వహిస్తామని విజేతలకు 20వ తేదీన బహుమతులు ప్రధానోత్సవం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్

రాయచోటి.నవంబర్ 15

ప్రభాతవార్త



ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంగంపేట బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వేగవంతం పురోగతిపై రాజంపేట ఆర్డీవో సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని ఎకరాలు భూ సేకరణ చేశారు ఎన్ని ఎకరాలు చేయాలి ఆర్ అండ్ ఆర్ ఎని ్న కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటి వరకు నష్ట పరిహారం ఎంత ఇచ్చారు. ఆ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అర్హులయిన వారు నష్టపోకుండా పరిశీలన చేయాలన్నారు. 15 రోజులలోగా ఈ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి, ఓబులవారిపల్లె తహాశీల్దార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పంచే బాంఢాగారాలు గ్రంథాలయాలు

కడప కార్పొరేషన్, నవంబరు 15, ప్రభాతవార్త:



గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదివే అలవాటు దినచర్యలో భాగం చేసుకోవడం ఉత్తమైనదని కడప జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ లింగాల ఉషారాణి, సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే బాంఢాగారాలని పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలో జయ నగర్ కాలనీ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పాఠ్యపుస్తకాలతో పాటు నవలలు, సాంస్కృతిక పుస్తకాలు, విజేతల జీవిత చరిత్రలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర వంటి పుస్తకాలు చదువుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు. రామాయణ, భారతం, భాగవత పుస్త కాలు కూడా చదవవచ్చని వివరించారు. అనంతరం విద్యార్థులకు ఎస్సే రైటింగ్, కాంపిటీషన్స్ నిర్వహించారు. ఛైర్మన్ లింగాల ఉషారాణి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ మహ్మద్ ఆజాద్, జిల్లా గ్రంథాలయ సెక్రటరీ అమీరుద్దీన్, ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

దువ్వూరు, నవంబరు 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 48 గ్రామాల్లో మంగళవారం నుంచి కుష్టువ్యాధి గ్రామ స్థుల గుర్తింపుపై సర్వే మొదలైనట్లు వైద్యాధికారులు డా.సమీరా, డా.సురేష్ బాబు తెలిపారు. స్పర్శలేని పొడలు, మచ్చల గుర్తింపు కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో గుర్తిస్తారన్నారు. ప్రతిరోజు ఆశా కార్యకర్త ఒక వాలంటరీతో కలిసి రోజుకు 20కుటుంబాలు పరిశీలించి గుర్తించడం జరుగుతుందన్నారు. అనుమానిత కేసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపడం, అక్కడ వైద్యులు పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. కార్య క్రమంలో డిసెంబరు 5 వరకు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్పర్శ లేని పొడలు, మచ్చలు ఉంటే తెలపాలన్నారు. కార్యక్రమంలో బయనపల్లె గ్రామంలో ఆరోగ్య విస్తరణాధికారి శివరామయ్య, సూపర్‌వైజరు మునిస్వామి, గుడిపాడులో మురళీధర్‌మూర్తి పాల్గొన్నారు. చిన్నసింగనపల్లె సచివాలయంలో డా.సమీరా ఆధ్వర్యంలో కుటుంబ డాక్టర్ విధానాన్ని నిర్వహించారు. ఇక్కడ 41 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సౌభాగ్యలక్ష్మీ, మేరీ సువర్ణ, విజయకుమారి పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి చేయూత

కడప కార్పొరేషన్, నవంబరు 15, ప్రభాతవార్త:



చదువుకునే సామర్థ్యం కలిగిన నాగరాజుకు కడప రిమ్స్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో స్పందించిన సర్పంచ్ శివరామిరెడ్డి రూ.23,500 చెల్లించారని డా.సాగర్ కుళాయిరెడ్డి పేర్కొన్నారు. తేజస్వి చారిటబుల్ ట్రస్ట్ మహేశ్వరరెడ్డి సహకారంతో ఖాజీపేట మండలం, రావులపాలెం సర్పంచ్ శివరామిరెడ్డి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం అలవల గ్రామానికి చెందిన వైద్య విద్యార్థి నాగ రాజుకు చేయూతనందించారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఎం.శ్రీని వాస్‌నాయక్, డా.సాగర్‌కుళాయిరెడ్డి, డా.లక్ష్మీనారాయణ, మంగమ్మ పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె ప్రజలకు రుణపడి ఉంటా : ఎమ్మెల్యే

తంబళ్లపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రజలకు జన్మ జన్మలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి భావోద్వేగతంతో తెలిపారు. మంగళవారం మండలంలోని కోటకొండ పంచా యతీలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో ముమ్మరంగా పర్యటించారు. తొలుత కోటకొండ, కృష్ణాపురం గ్రామాల్లో స్థానిక సర్పంచ్ తాళ్ల అరుణ చంద్రశేఖర్, ఎంపీటీసీ కవిత పద్మనాభరెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్ మల్లికార్జున ఆధ్వ ర్యంలో ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు నారా యణరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజని సురేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు భార్గవ్‌రెడ్డి, మాజీ డైరె క్టర్ నరేందర్‌రెడ్డి, ఆధార్ మల్లికార్జున, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధా కర్‌రెడ్డి, సర్పంచులు మౌలాలి, మైనుద్దీన్, అలీఅహ్మద్, శంకర్‌నాయక్, ఎంపీ డీవో ఆనంద్‌కుమార్, ఏఈలు అశోక్, హరినాథ్, అధికారులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరకి ప్రభుత్వ పథకాలు మంజూరుచేస్తున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని 21వ వార్డులోని దక్నిపేట సచివాలయం జ్యోతి థియోటర్ వద్ద ఉన్న ఉర్దూస్కూల్ నుంచి గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌తో ఎమ్మెల్యే గడప గడపకు వెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95శాతం నెరవేర్చడం జరిగిందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు ధరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రాజేష్, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, ఇర్ఫాన్‌ఖాన్, నాయకులు ఏఎస్.కరీముల్లా పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞానం పెంపునకు దోహదం

కురబలకోట, నవంబర్ 15 ప్రభాతవార్త :



గ్రంథాలయాలు విజ్ఞానం పెంపునకు దోహదం చేస్తాయని మండలాధ్యక్షులు దస్తగిరిసాబ్ అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక గ్రందాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు సెలవు రోజుల్లో, విరామసమయాల్లో స్తానిక గ్రందాలయానికి విచ్చేసి కాంపిటీషేన్, కథలు, నవలలు పుస్తకాలను చదవడం వల్ల మరింత జ్ఞానం, వికాసం పెంచుకోవచ్చునని తెలిపారు. మండల కేంద్రమైన కురబలకోటలో రూ.18లక్షలతో డిజిటల్ లైబ్రరీ నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రంధా లయ అధికారి చంద్రశేఖర్‌నాయక్, సతీష్‌కుమార్, మన్యం వెంకట రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికే దెబ్బతిన్నరోడ్లు

నిమ్మనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :



మండలంలో కొద్దిపాటి వర్షానికే రోడ్లు కుంటలు, చెరువులను తలపిస్తున్నాయి. వాహనదారులు, పాదచారులు రోడ్డుపై వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నిమ్మనపల్లెకు అతి సమీపాన ముస్లింల యాత్రాస్థలమైన దర్గాకు దారిసౌకర్యం లేక చెప్పేందుకు వీలుకాలేదు. బాహుదారోడ్డు, చౌకిళ్ళవారి పల్లె రోడు, పూజారి వారిఇండ్లకు వెళ్ళే రోడ్డు చిత్తడిగా మారింది. ద్వి చక్రవాహన దారులు అరిచేతిలో ప్రాణం పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.

## సూపర్ స్టార్ కృష్ణకు అభిమానుల నివాళి

పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్త



స్తానిక క్రాసురోడ్డులో సూపర్ స్టార్ కష్ణ అభిమానులు మంగళవారం ఉదయం అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీలేరు పట్టణ అభిమానులు అధ్యక్ష, కార్యదర్శులు వి.ఎస్.శాస్త్రి, పేపరు రమణ, రాము ఆర్ట్స్ రామ్మూర్తి మాట్లాడుతూ కష్ణ మరణం సినీ ప్రపంచానికి తీరని లోటు అని ఆయన నిజజీవితంలో డేరింగ్ అండ్ డాషింగ్ సూపర్ స్టార్ అని తెలిపారు. ఆయన మన సున్న మంచి మనిషి అని ఆయన సేవలను కొనియాడారు. కష్ణ మరణంతో తెలుగు చలన చిత్రపరిశ్రమ శోక సముద్రంలో మునిగిపోయిందన్నారు. ఘట్టమ నేని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన

పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్త



55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవానికి మంగళవారం గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాయనారు మధుబాల ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ 55వ జాతీయగ్రంథాలయ వారోత్స వాలను జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు గ్రంథాలయాలను ప్రతి సచివాలయ పరిధిలో ఏర్పాటుచేస్తున్న సంగతి గుర్తుచేశారు. ఈ వారోత్స వాలను విద్యార్థలు, పాఠకులు పాల్గొని గ్రంథాలయల ఉనికిని నలు దిశలు వ్యాపిం ప చేయాలని కోరారు. గ్రంథాలయాల ఆవశ్యకతను ప్రతిపౌరుడు గుర్తించాలని తన వంతు అభివృద్ధికి పాటుపడాలని ఆమె కోరారు. జరగబోవు కార్యక్రమాన్ని పాఠకులు, విద్యార్థులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి విజయకుమార్, సిబ్బంది పాతిమా ప్రియదర్శిని కళ్ళాశాల విద్యార్ధులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలి

పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్తః



ఆటుపోట్లను ఎదుర్కొని ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న మహిళా సంఘాలు భవిష్యత్తులో వ్యాపార సంఘాలుగా ఎదగాలని అన్నమయ్య జిల్లా వ్యవ సాయ సలహామండలి సభ్యులు బోదేషా వలి అన్నారు. స్థానిక శ్రీశక్తి భవన్‌లో పీలేరు మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆహార ఉత్పత్తుల విభాగంలో వ్యక్తిగత, సంఘాల అభివద్ధి, సంస్థలుగా ఏర్పడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసు కోవాలని మహిళలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజస్, ప్రధానమంత్రిఉపాధి కల్పన పథకం పథకాలు గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా మహిళలు తమ ఉత్పత్తులను విలువ అధారిత పరిశ్రమ లుగా మలుచుకోవచ్చన్నారు. ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఎఫ్‌పీఓలకు కలెక్షన్ సెంటర్లు, రైపనింగ్ ఛాంబర్లు మంజూ రు చేస్తామన్నారు. కార్యకమంలో ఏపీఎం పురుషోత్తంరెడ్డి, సీసీ పాల్గొన్నారు.

## కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకై సీపీఐ పాదయాత్ర

కడప ఏడురోడ్లు, నవంబరు 15, ప్రభాతవార్త:



జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకై డిసెంబరు 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జమ్మలమడుగు, కన్యతీర్థం శిలాఫలకం నుంచి కడప కలెక్టరేట్ వరకు సీపీఐ నేతృత్వంలో పాదయాత్ర చేప డుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర పేర్కొన్నారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. 19వ తేదీ వరకు కన్యతీర్థం వద్ద గల శిలాఫలకం నుంచి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, చెన్నూరు మీదుగా కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, జి.ఈశ్వరయ్య పాల్గొం టున్నట్లు వివరించారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ, జిల్లా కార్య వర్గ సభ్యులు పి.కృష్ణ మూర్తి, సి.సుబ్రమణ్యం, ఆంజనేయులు, బషీరున్నీషా, విజయలక్ష్మి, కేసీ బాదుల్లా, గంగాసురేష్, జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, పి.మల్లికార్జున, వలరాజు పాల్గొన్నారు.

## అక్రమాలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం : ఎంపీపీ

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:



ఇసుక, ఎర్రచందనం, బెట్టింగ్‌ల విషయాల్లో అక్రమాలకు పాల్పడినట్లు నిరూ పిస్తే దేనికైనా సిద్ధమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమాలు నిరూపిస్తే ఏ గుడిలో అయినా ప్రమాణానికి సిద్ధమన్నారు. పత్రికా విలేకరుల సమావేశంలో ప్రమాణానికి సిద్ధమన్నారు. మద్దిరేవుల గ్రామంలో ఒక్కసారి టీడీపీ, ఎంపీటీసీ గెలిచారని అప్పట్నుంచి ఇప్పటి వరకు గడికోట కుటుంబం నియమించిన అభ్యర్థులే గెలుస్తున్నారన్నారు. స్వయంగా శివ నారాయణ పోలీసు స్టేషన్‌కు వెళ్లి తన విన్నవించుకుంటే పోలీసులు కేసు నమోదు చేశారని మేము చెబితే కేసు నమోదు చేయలేదన్నారు.కార్యక్రమంలో ఉపమండలాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కోఆ ప్సన్‌మెంబర్ సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సుస్థిరత్వంపై సమగ్ర సర్వే నిర్వహించాలి

కురబలకోట, నవంబర్ 15 ప్రభాతవార్త :



సుస్థిరత్వంపై వాలంటీర్లు సమగ్రంగా వివరాలు సేకరించాలని తెట్టు గ్రామ సెక్రటరీ నవాజ్‌బాషా చెప్పారు. తెట్టు గ్రామ సచివాలయం వాలంటీర్లతో సచివాలయం వద్ద సర్పంచ్ తెట్టు మనోహర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్య స్థితిగతులపై వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్ళి సమగ్రంగా వివరాలు సేకరించి నమోదు చేసి ఈనెల 18లోపు నివేధికలు సమర్పించాలని ఆయన కోరారు. సమావేశంలో సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## రమేష్‌రెడ్డిని ఎదుర్కోలేకనే అక్రమ కేసులు

మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :



రాయచోటి టిడిపి ఇన్‌చార్జ్ రమేష్‌రెడ్డి వైసిపి నాయకులు ఎదుర్కోలేకనే అక్రమ కేసులు బనాయించినట్లు రాజంపేట పార్లమెంటు టిడిపి అభ్యర్థి గంటా నరహరి మంగళవారం తెలిపారు. రెండు వర్గాల గొడవ పడుతుంటే పెద్ద మనిషిగా వెళ్ళి సముదాయించిన రమేష్‌రెడ్డిపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అక్రమంగా ఎస్‌సి, ఎస్‌టి కేసులు బనాయించారని తెలిపారు. మంచి కోసం వెళ్ళిన రమేష్‌పై అక్రమకేసుటు పెట్టడం ఎంతవరకు సమంజసంగా ఉందన్నారు. వైకాపా అవినీతిని అరాచకాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచక పాలన చేయడం వైసిపికే సాధ్యం అన్నారు. ప్రజలంతా ఇది గమనిస్తూనే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ది చెప్పే కాలం ఆసన్నమైందన్నారు.

## సేవా దృక్పదంతోనే పేదలకు దుప్పట్లు పంపిణీ

కలికిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :



సేవా దృక్పదంతోనే పేదలను ఆదు కోవాలని సంకల్పంతో తమ సంస్థ హెల్పింగ్ హ యండ్ నౌజావన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు సభ్యులు సాధిక్, హాబీబ్, భాషా, ఫిరోజ్‌లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని బస్టాండుల్లో, కాంప్లెక్స్‌ల్లో తలదాచుకొని చలికి వణుకు తున్న బిక్షగాళ్ళను చూసి సభ్యులు చలించిపోయారు. తమ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు కొనుగోల చేసి వారికి మంగళవారం ఉదయం దుప్పట్లు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కలికిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పద్మావతి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. ఆసుపత్రి వైద్యులు శివ యోగి సోమశేఖర్ రోగులకు ఉచితంగా బిపి, షుగర్ వ్యాధులకు ఉచితంగా చికిత్సచేసి మందులు పంపిణీ చేస్తున్నారు. వైద్యశిబిరానికి వచ్చే రోగులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. శిబిరానికి కలికిరి, కలకడ, సోమల, వాల్మీకిపురం మండలాల నుంచి రోగులు తరలి వచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నగరాన్ని చుట్టేసిన పొగమంచు

కడప ఏడురోడ్లు, నవంబరు 15, ప్రభాతవార్త:

కడప నగరాన్ని మంగళవారం తెల్లవారుజామున పొగమంచు చుట్టేసింది. ఆ కారణంగా నగరంలో ప్రవేశించి ఉదయం మార్కెట్‌కు వెళ్లే వాహన చోదకులు దట్టమైన పొగమంచుకు ఏది కానరాక చాలా ఇబ్బందులు పడ్డారు. నగర ప్రజలు కూడా విపరీతంగా చలి ఉండడంతో ఇళ్లల్లో నుంచి బయటకు రాలేదు. నగరంలోకి ప్రవేశించాలంటే నాలుగు ప్రధాన రహదారులున్నాయి. ఒకటి చెమ్ముమియాపేట ఓవర్ ప్లై బ్రిడ్జీ, రెండ వది బిల్టప్, మూడోది వినా యకనగర్, నాల్గవది చిన్నచౌకు. ఈ ప్రాంతాల్లో పొగమంచు చుట్టుకొని ఒక్కసారి మంచు నగరంగా ఆహ్లాదకరమైన వాతావరణం కడపలో నెలకొంది.

## విజయవంతమైన రుణ మేళా

జమ్మలమడుగు, నవంబరు 15, ప్రభాతవార్త:



మైలవరం మండలంలోని 9 గ్రామాలకు చెందిన 34 స్వయం సహాయ సంఘాలకు రుణ మంజూరి రుణ వితరణ కార్యక్రమం మంగళవారం డీఆర్‌డీఏ వైఎస్ఆర్ క్రాంతి పథం, దాల్మియా భారత్ ఫౌండేషన్ ఏపీజీబీ రుణ మేళా నిర్వహించారు. 34 సంఘాలకు రూ.2.62 కోట్ల రుణం మంజూరైంది. 7 గ్రామైక్యలోని 2 చిన్న సంఘాలకు రూ.2లక్షల రుణ వితరణ జరిగింది దాల్మియా భారత్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన 8 జాయింట్ లయబిలిటీ గ్రూప్‌లకు డీసీబీ బ్యాంకు, జమ్మలమడుగు శాఖ మేనేజర్ వి.రామరాజు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే బ్యాంకు లింకేజీ వైఎస్ఆర్ క్రాంతి పథకం ఏరియా మేనేజర్ శ్రీహరి మాట్లా డుతూ స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే బ్యాంకు లింకేజీ రుణాలను జీవనో పాధుల పెట్టుబడుల కోసం వినియోగించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ వైఎస్ఆర్ క్రాంతి పథం ఏరియా మేనేజర్ శ్రీహరి , దాల్మియా భారత్ ఫౌండేషన్ సహాయ మేనేజర్ జీవీ శ్రీనివాసులు గురుదేవి, డీఆర్‌డీఏ వైఎస్ఆర్ క్రాంతి పథకం సీసీలు సిబ్బంది యానిమేటర్లు పాల్గొన్నారు.

## సెక్టోరియల్ అధికారుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎడ్యుకేషన్, నవంబరు 15, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులుగా పని చేసేందుకు ఆసక్తి ఉన్న ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కోఆర్డినేటర్ డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, గర్ల్స్ ఛైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పని చేసే ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో లలేదా డైట్ లెక్చరర్లు, స్కూలు అసిస్టెంట్లు ఈ పోస్టులకు అర్హులన్నారు. నవంబరు 21 నాటికి దరఖాస్తుదారుల వయసు 50 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం వైఎస్ఆర్ జిల్లాలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## హీరో క్రిష్ణ మృతిపై సంతాపం

మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

తెలుగు సీనిహీరో సూపర్‌స్టార్ గట్టమనేని క్రిష్ణ మృతిపట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్య మండలి గరికిపాటి రాజారావు దర్శకత్వంలో నాటకాలు ప్రదర్శిస్తూ దాదాపు 340 చిత్రాలకు పైగా హీరోగా నలించిన గొప్ప నటు డని కొనియాడారు. అల్లూరి సీతారామారాజు లాంటి దేశభక్తి చిత్రాలను నిర్మిం చారని తెలిపారు. ఇలాంటి వ్యక్తి లేరన్న వార్త జిర్ణంచుకోలేక పోతున్నామన్నారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

## అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష : ఎమ్మెల్యే

రాయచోటి, నవంబర్ 15 ప్రభాతవార్త :



అయ్యప్పదీక్ష ఆరోగ్యరక్ష అని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మం గళవారం రాయచోటి మండలం గొర్లముదివీడు పంచాయితీ బాలిరెడ్డి గారిపల్లెలో టిటిడి సలహా మండలి సభ్యుడు బసిరెడ్డి సిద్దారెడ్డి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం , ధార్మిక భావాలు అలవడు తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, , మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి,మండల బిసి నాయకులు పల్లపు రమేష్, సింగల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, మదన మోహన్ రెడ్డి,రఘునాథ, రాజారెడ్డి,యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ఎఫ్‌యూలో బిర్సాముడా జయంతి

వైవీయూ నవంబర్ 15, ప్రభాతవార్త



ఆదివాసి గిరిజన నాయకుడు, జానపద నాయకుడు, స్వాతంత్ర సమర యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రిజిస్టర్ ప్రొఫె సర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లా డుతూ స్వరాజ్యం కోసం ఆదివాసుల గిరిజనుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ అతి చిన్న వయస్సులో ప్రాణత్యాగం చేసిన బిర్సా ముండా దేశ స్వాతంత్రపోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపర్డెంట్ పవన్ కుమార్ రెడ్డి, నేషనల్ టీమ్ మెంబర్స్, ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లెప్రసీ, చర్మవ్యాధుల నిర్మూలనపై అవగాహన

పెద్దమండ్యం నవంబర్ 15 ప్రభాతార్త



జాతీయ ఆరోగ్యమిషన్ ఆధ్వర్యంలో లెప్రసీ నిర్మూలనలో భాగంగా మంగళవారం ఆరోగ్య సిబ్బంది ఆద్వర్యంలో పురవీధులగుండా తిరుగుతూ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. చర్మంపై రాగి గింజంత బుడెపలు రావడం, నల్లమచ్చలు, నరాలు వుబ్బి ఉండడం, గిచ్చినా స్పర్శ లేకపోవడం, చెవులు మందగించడం, చెతుల్లో స్పర్శ లేకుండా పట్టుతప్పడం, కనురెప్పలు మూసుకోకపోవడం, కాళ్ళకు చెప్పులు తొడిగినా పట్టు తప్పి నడవలేక పోవడం, వ్యాది లక్షణాలని డాక్టర్లు ఇమ్మాన్యుయేల్, హరి వర్ధన్ తెలిపారు. వ్యాధికి సంబందించి ఆపరేషన్‌లను ప్రభుత్వం ఉచితంగా చేయించి వారికి ఆహారం కొరకు రూ.8వేలు అందిస్తున్నారన్నారు. ఆపరేషన్లు పలమ నేరు, నెల్లూరుల్లో చేస్తారనీ, వ్యాదిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌వో క్రిష్నయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల పొట్టగొడుతున్న ప్రభుత్వం

బి.కొత్తకోట నవంబర్ 15, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి బోర్డు నిధులు రూ. 1200ల కోట్లను ఇతర పథకాలకు మళ్లించిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల పొట్టకొడు తున్నదని ఎఐ టియుసి తంబల్లపల్లి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి ప్రభుత్వ తీరును విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బి.కొత్తకోట ఏరియా కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక జ్యోతి బస్టాండులో ధర్నా, రాస్తా రోకో చేశారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు బైఠాయించారు. ప్రభుత్వానికి వెతిరేకంగా నినాదాలు చేశా రు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంమక్షేమానికే వినియోగించాలని, ఇతర పథకాలకు వాడుకున్న నిధులను వెంటనే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న 32 వెల క్లెయిమ్‌లను పరిష్కరించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ హరికుమార్‌కు అందచేశారు. కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి సలీంభాష, నాయకులు బాలాజీ, కుమార్, శ్రీనివాసులు, మస్తాన్‌వల్లి పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 15, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరులో మార్కెట్ భూమి పూజ ప్రారంభ ఉత్సవానికి వచ్చిన మంత్రి రోజాను కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అందించాలని నిరుద్యోగులకు అన్ని విధాలుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకులు గంజి కుంట నాగరాజు, వెంకట్ సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడానికి ప్రయ త్నించగా పోలీసులను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.

## ఒకే సంవత్సరంలో ముగ్గురిని కోల్పోయిన మహేష్ బాబు

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 15, ప్రభాతవార్త:

కుటుంబంలోని ఓ వ్యక్తి మృతి చెందితే కోలుకునేందుకు చాలా సమయం పడుతుంది. అలాంటిది ఒకరి మృతుని మరవకముందే మరొకరు మృతి చెందితే. ఆ బాధ వర్ణనాతీతం. ప్రస్తుతం మహేష్‌బాబు ఫ్యామిలీది ఇదే పరిస్థిఇ. ఏకంగా ఒకే ఏడాది ముగ్గురిని కోల్పోయిన ఆయన కుటుంబం మాటలకందని విషాదంలోకి వెళ్లిపోయింది. 2022 సంవత్సరం ఘట్టమనేని కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఏడాది ఆరంభంలో జనవరి 8వ తేదీ కృష్ణ పెద్ద కుమారుడు రమేష్‌బాబు అనారోగ్యంతో మరణించడం ఆ కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది. కృష్ణ భార్య ఇందిరాదేవి అక్టోబర్ 28న మృతి చెందారు. ఆ బాధ నుంచి తేరుకోకముందే కృష్ణ మృతి మహేష్‌బాబును తీరని శోకంలోకి నెట్టింది.

## పత్రికలు ప్రజలకు అండగా నిలిచే ఆయుధాలు

జమ్మలమడుగు, నవంబరు 15, ప్రభాతవార్త:



పత్రికలు ప్రజలకు అండగా నిలిచే ఆయుధాలని, నేటి సమాచార సాధనాలు, పత్రికలు ప్రజలకు అండగా నిలిచే ఆయుధాలని, చైతన్య దీపికలని ఉద్యమ వాహకాలని సమతా సైనిక్‌దళ్ జమ్మల మడుగు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం ఓబులేసు (వద్దిరాల) అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక సమతా సైనిక్‌దళ్ కార్యాలయంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అరవ జార్జి, రాముడు, ఐజీ ఓబులేసు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో నూతన మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త



పట్టణ నడిబొడ్డున శివాలయానికి ఎదురుగా ఉన్న 2.38 ఎకరాల్లో నూతన కూరగాయల మార్కెట్ వాణిజ్య గదుల నిర్మాణానికి మంగళవారం నిర్వహించిన భూమి పూజకుముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, యువజన సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా, ఎంపీ అవి నాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే సుధామణి, శాసనసభ్యుడు రాచమల్లు శివ ప్రసాదరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి, ఆప్‌కప్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దు టూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళలా తోడ్పడుతున్నారని, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి నూతన మార్కెట్‌ను నిర్మించాలని ముఖ్య మంత్రి దగ్గర ప్రతిపాదించి 53 కోట్ల నిధులు విడుదల చేయిం చుకొవడము వలనే నేడు ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామ న్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి, అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, కౌన్సిలర్లు వరికుటి ఓబుల్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ద్వార్శల గురునాథరెడ్డి, రాచమల్లు రమాదేవి, రాజుపాలెం, ప్రొద్దుటూరు జడ్పీ టీసీలు, మండల అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములచే మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**బద్వేలు రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పుట్టాయపల్లె సమీపంలో పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలసిన శ్రీ మల్లిఖార్జున స్వామికి కార్తీక మాసం పురస్కరించుకొని వేకువజాము నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు కమలకూరు సాలయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్క దేవతలు వెలసి వున్న శ్రీ పొలతల మల్లిఖార్జున స్వామివారి సన్నిధిలో కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకొని భక్తులు వేకువజాము నుండే తమ కోర్కెలు తీర్చే మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అక్క దేవతలు అమ్మవార్లకు కూడా పూజా కార్యక్రమాలు నిర్వహించి, బండెన్న స్వామి మరియు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న స్వామి గురవయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అక్రమ కేసు ఎత్తివేసేంత వరకు ధర్నాలు

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త: 1**



మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేసేంత వరకు టీడీపీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని మాజీ మార్కెట్ ఛైర్మన్ కాలాడ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలోని రమేష్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి శాంతి సహనానికి చిహ్నాలని అలాంటి కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టి బెదిరించడం మంచిది కాదన్నారు. జిల్లాలోని రాజగోపాల్‌రెడ్డి కుటుంబం అంటే పెద్ద నాయకులు. రాజశేఖర్‌రెడ్డి కూడా ఆర్ఆర్ కుటుంబం మీద ఎలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. అలాంటిది ఆయన కుమారులపైన అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. టీడీపీ నాయకులపైన అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తే భయపడమని తేల్చి చెప్పారు. వెలుగుల రూపకర్త ఆర్.రాజగోపాల్‌రెడ్డిని రెండు సార్లు వెలిగల్లు నీళ్ల అనవసరంగా పాపాగ్ని నదికి వదిలేశారని కుడి ఎడమ కాలువలు మరమ్మతులు చేస్తే గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాలు సస్య శ్యామలంగా ఉంటాయని వారన్నారు. ప్రభాకర్‌రెడ్డి కుటుంబం వంద ఎకరాల భూములు ఉన్నాయని బురదజల్లే రాజకీయం చేయలేదన్నారు. దళితుడు నారాయణ భూమికి రమేష్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని రమేష్‌రెడ్డి పొలం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని నారాయణ ఆక్రమించుకుంటున్నాడని వారు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి నిజాలు తేల్చాలన్నారు. డీకేటీ భూమిని ఆక్రమించుకుంటున్నా రమేష్‌రెడ్డి ఎలాంటి ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఎస్పీకి వినతిపత్రం సమర్పించారని ఎస్పీ స్పందించి న్యాయం చేస్తామన్నారన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు జయరాంరెడ్డి, రాజు, సర్పంచులు లక్ష్మీనారాయణ, చంద్రమ్మ, ఎంపీటీసీ రవణమ్మ, పార్లమెంటు కార్యదర్శి బాబుల్‌రెడ్డి, టీడీపీ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట తప్పడం.. మడమ తిప్పడం సీఎం దినచర్య

**వేంపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పడం.. మడమ తిప్పడం దినచర్యగా మారిందని, అందుకు కడప జిల్లా స్టీల్ ప్లాంట్ ఒక ఉదాహరణ అని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. వేంపల్లెలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2019 ఏడాది నవంబరు 23న జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లె-పెద్దదండ్లూరు గ్రామాల మధ్య 3200 ఎకరాలలో వైఎస్ఆర్ స్టీల్ లిమిటెడ్ పేరుతో ఉక్కు కర్మాగారానికి ముఖ్యమంత్రి హోదాలో జగన్ శంకుస్థాపన చేశారన్నారు. రూ.25వేల కోట్లు ఖర్చు చేసి ఏడాదికి 30లక్షల టన్నుల సామర్థ్యంతో మూడేళ్లలో పూర్తి చేసి 15వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాటి బహిరంగ సభలో జగన్ మాట ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మూడేళ్లు పూర్తి కావస్తున్నా అతీ గతీ లేదన్నారు. రహదారి కూడా పూర్తి కాలేదన్నారు. కనీసం వచ్చే ఏడాదికైనా పూర్తి చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## జడ్పీ షాపింగ్ గదులు ఖాళీ చేయాలి

**వేంపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త :**



వేంపల్లె పట్టణాభివృద్ధిలో భాగంగా కడప పులివెందుల రోడ్డు 72 అడుగుల మేర ప్రభుత్వం విస్తరించనుందని, స్థానిక నాలుగురోడ్ల కూడలిలోని జడ్పీ షాపింగ్ గదులు విస్తరణలో కోల్పోతున్నట్లు జడ్పీ సీఈవో సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గదులలో ఉన్న దుకాణ యజమానులందరూ ఖాళీ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. సుమారు 10 అడుగుల మేర షాపింగ్ గదులు కోల్పోతున్నందున, అందుకు అనుగుణంగా గదులను వెనక్కు సర్ది మరమ్మత్తులు చేయిస్తామని చెప్పారు. జనవరిలోగా మరమ్మతు పనులు పూర్తి చేయిస్తామన్నారు. దుకాణ యజమానులు రూ.2లక్షలు డిపాజిట్, సుమారు రూ.18 వేలు బాడుగ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అంతలోపు దుకాణాలు కావల్సిన యజమానులు డిపాజిట్ చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, జడ్పీ డిప్యూటి సీఈవో రమణారెడ్డి, ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

## మారుమ్రోగుతున్న అయ్యప్ప స్మరణాలు

**వీరబల్లి.నవంబర్ 15 ప్రభాతవార్త**



మండలంలో చాలా మంది భక్తులు అయ్యప్ప మాలలు ధరించి దీక్షలుబూనారు. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో అయ్యప్ప భక్తులు ప్రతి గ్రామంలో వారి వారి దేవాలయాలలో భజనలు చేపడుతున్నారు. ముఖ్యంగా మండలంలో కార్తీక సోమవారం కావడంతో భక్తులు స్థానిక హరిహర దేవాలయంలో అయ్యప్ప స్మరణలతో మారుమోగింది. రాత్రంతా భజనలు చేపట్టారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి హరిహరాదులను దర్శించుకోవడానికి తరలివచ్చారు. మండలంలో ఎక్కడ చూసిన శివాలయాలలో అయ్యప్ప భజనలు మారుమ్రోగుతున్నాయి.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**కడప కార్పొరేషన్, నవంబరు 15, ప్రభాతవార్త:**



జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 2వరోజు మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను వయోజన విద్యా కేంద్ర ఉప సంచాలకులు మహ్మద్ ఆజాద్ ప్రారంభించి ప్రసంగించారు. ఈ ప్రదర్శనలో ఎంతో విలువైన పుస్తకాలు ఉన్నాయి. గ్రంథాలయంలోని పుస్తకాలు చదవడం కారణంగా జ్ఞాన సముపార్జన వస్తుందన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్.ఉషారాణి మాట్లాడుతూ పుస్తకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యదర్శి ఎస్.అవమీరుద్దీన్ మాట్లాడుతూ ఈ పుస్తక ప్రదర్శన ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్.అమీరుద్దీన్, ఉప గ్రంథాలయాధికారి పవన్‌కుమార్, అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ, లైబ్రేరియన్లు సురేష్, సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును విచారించిన డీఎస్పీ

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:3**



రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి మరో ఐదు మందిపై శివ నారాయణ, నాగరత్నమ్మలు పెట్టిన కేసుపై మంగళవారం అన్నమయ్య జిల్లా డీఎస్పీ శ్రీధర్ విచారించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డికి శివనారాయణ భూమి వివాదం గురించి బాధితులను డీఎస్పీ విచారించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె తహసీల్దారు నాగప్రసన్నలక్ష్మీ, జిల్లా సర్వేయర్ స్థలానికి చేరుకొని భూమిని సర్వే చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాయచోటి రూరల్.నవంబర్ 15 ప్రభాతవార్త**



రాయచోటి నియోజకవర్గంలోని యండపల్లె పంచాయతీ బోయపల్లె గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలు మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామీణ ప్రాంతాల రూపురేకలు మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, బీసి నాయకులు పల్లపురమేష్, వైస్ ఎంపిపి జయపాల్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాలలో అభివృద్ధి వేగవంతం చేయాలి

**-ఎంపిడివో హైదర్‌వల్లి**

**రామాపురం.నవంబర్ 15 ప్రభాతవార్త**

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలును వేగవంతం చేయాలని ఆ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడివో హైదర్‌వల్లీ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిస్థితి ప్రస్తుత సీజన్ వర్షాలు పరిస్థితుల్లో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు కల్పించాలని ఆయన వారికి తెలియజేశారు.కార్యక్రమంలో ఈవోపిఆర్డి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## దాడులు చేసి బుకాయించడం టీడిపి నాయకులకే చెల్లింది

**-మార్కెట్ కమిటి చైర్మన్**

**రామాపురం.నవంబర్ 15 ప్రభాతవార్త**



దళితులపైన దాడులు చేయడంతో పాటు తిరిగి బొకాయిస్తూ ఎదురు దాడులు చేయడం టిడిపి నాయకులకే చెల్లిందని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ కె.విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి ఎం.వెంకటరమణ, రామాపురం మండల నాయకులు విమర్శించారు. మంగళవారం రామాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాజీ మండలాధ్యక్షులు గడికోట జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, నల్లగుట్టపల్లె సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్ రెడ్డిలతో కలిసి మాట్లాడారు. వారికున్న కాస్త భూమిలోనే వ్యవసాయం చేసుకుంటూ స్థానికంగా కూలీ పనులతో జీవనం సాగిస్తున్న దళితులపై మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి, అతని అనుచరులు భూములు లాక్కొనే ప్రయత్నంతో పాటు దాడులు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులను సరిచేసుకుని దళితులకు భూములను తిరిగి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక వైఎస్సార్‌సిపి నాయకులు మోపూరి భక్తవత్సల రెడ్డి, వైస్‌సర్పంచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణ దానం

**బ్లడ్ డోనర్స్ గ్రూప్ ద్వారా పలువురికి రక్తదానం**

**బద్వేలు అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త :**



ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణ దానం చేసిన వారవుతామని శ్రీ దివ్య హాస్పిటల్ డా॥ దివ్యశ్రీ అన్నారు. సోమవారం రాత్రి దివ్య హాస్పిటల్‌లో కాన్పు అయిన ఓ మహిళకు 'ఎ' పాజిటివ్ రక్తం అత్యవసరం అని బ్లడ్ డోనర్స్ గ్రూప్‌కు సమాచారం ఇచ్చిన వెంటనే రాత్రికి రాత్రే ఇరువురు యువకులు ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేసి ఆ మహిళను ప్రాణాపాయం నుండి కాపాడారు. ఆపదలో ఉన్న వారికి బ్లడ్ డోనర్స్ గ్రూప్ ద్వారా అనేక మార్లు రక్తదానం చేపట్టడం ఎంతో సంతోషకరం అని రక్తదానం చేసిన కమలకూరుకు చెందిన బత్తల రామాంజనేయులు, తొట్టిగారిపల్లెకు చెందిన వంశీ కృష్ణ అనే యువకులను దివ్య హాస్పిటల్ డా॥ దివ్యశ్రీ అభినందించారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని, రక్తదానం చేయడంలో ఎటువంటి అపోహాలకు గురికాకుండా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలన్నారు.

## ఒంటిమిట్ట సిఐగా పురుషోత్తం రాజు

**ఒంటిమిట్ట, నవంబర్ 15 ప్రబాతవార్త:**



ఒంటిమిట్ట సిఐగా మంగళవారం సాయంత్రం పురుషోత్తంరాజు బాద్యతలు స్వీకరించారు. ముందుగా ఇక్కడ పనిచేస్తున్న సిఐ రాజ ప్రబాకర్ కడవ విఆర్‌కు బదీలి అయ్యరు. దీంతో అన్నమయ్య జిల్లాలోపని చేస్తున్న పురుషోత్తం రాజునుఒంటిమిట్టకు బదీలి చేశారు. దీంతో ఆయన మంగళవారం సాయంత్రం ముందుగా స్దానిక కోదండరామస్వామినిదర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనం తరం సిఐ కార్యలయంలో బాద్యతలు స్వీకరించారు.

## ప్రతి ఒక్కరు పట్టభద్రులుగా మారాలి

**వేంపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త :**



వేంపల్లెలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపన్ యూనివర్శిటీ ఉర్దూ మీడియంకు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని, చదువు మానేసిన వారు అడ్మిషన్లు పొంది పట్టభద్రులుగా మారాలని వైస్ ఎంపీపీ బాబాషరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం పక్కీరుపల్లెలో పలువురు యువతను ఆయన కలిసి అడ్మిషన్లు చేయించారు. ఎంపీటీసీ ఖాన్ మాట్లాడుతూ అడ్మిషన్లు పొందేందుకు మూడు రోజులు గడువు పొడిగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల పీఆర్వో బాలనారాయణ పాల్గొన్నారు.

## సచివాలయంలో ఫర్నీచర్ చోరీ

**దువ్వూరు, నవంబరు 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎడమడక గ్రామ సచివాలయంలో సోమవారం రాత్రి సుమారు రూ.లక్ష విలువ చేసే వివిధ రకాల ఫర్నీచర్, వాకిళ్లు చోరీకి గురయ్యాయి. పంచాయతీ కార్యదర్శి మహేంద్రనాథ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ సచివాలయంలో 5 టేకు వాకిళ్లు, ఒక టేబుల్, అలాగే రైతు భరోసా కేంద్రంలో సాంసంగ్ టీవీ, కీ బోర్డు, పెన్‌డ్రైవ్‌లు, విద్యుత్తు మోటారు తదితర వస్తువులు చోరీకి గురయ్యాయన్నారు. రోజు మాదిరిగానే విధులు ముగించుకొని సోమవారం సాయంత్రం ఇంటికి వెళ్లామని మంగళవారం ఉదయం చూస్తే గ్రామ సచివాలయంతో పాటు ఆర్‌బీకే వాకిళ్లు పగలగొట్టి ఈ వస్తువులు చోరీ చేశారన్నారు. వీటి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని ఫిర్యాదులో తెలిపారు. సంఘటనా స్థలాన్ని రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై కేసీ రాజులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు గణనివాళులు

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలో సినీ దిగ్గజం నటశేఖర్ కృష్ణకు ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమానికి చెన్నంశెట్టి చలపతి, సిహెచ్ రమేష్, కొర్లకుంట శంకర, శివారెడ్డిల ఆధ్వర్యంలో సూపర్‌స్టార్ నటశేఖర కృష్ణ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. దేశ చరిత్రలో నటశేఖర కృష్ణ(80) ప్రజాభిమానాన్ని చూరగొన్న ఏకైక స్టార్ అని వారు అన్నారు. భారతదేశ చరిత్రలో ధైర్యసాహసాలకు ఏకైక సూపర్‌స్టార్ నటశేఖర కృష్ణ అని, ఆకస్మికంగా ఆయన మృతి అత్యంత బాధాకరమైన విషయమని వారు అన్నారు. రైల్వేకోడూరు ప్రాంతానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు రైల్వేకోడూరు ప్రాంత ప్రజలు కృష్ణకు ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో రైల్వేకోడూరుకు చెందిన అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

**– జడ్పీ పాఠశాల హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి**

**బద్వేలు అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త :**



పట్టణంలోని గ్రంధాలయం నందు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మహబూబ్ సాహెబ్, మహాత్మ పూలే ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి, గ్రంధాలయ అధికారి లక్ష్మీదేవి అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. మొదటగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా ప్రకటించి అనేక గ్రంధాలయ వారోత్సవాలతో కలిపి ప్రారంభించారని, గ్రంధాలయాలను ఉపయోగించుకొని డా॥ బి.ఆర్.అంబేద్కర్ మహానుభావుడయ్యారని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే దేశంలో సుపరిపాలన సాగుతుందన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహబూబ్ సాహెబ్ మాట్లాడుతూ గ్రంధాలయాల ప్రాముఖ్యతను తెలుపుతూ పుస్తక పఠనం ద్వారా ప్రముఖులంతా ఎంతో ఖ్యాతిని గడించారన్నారు. పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఛైర్మెన్ గురుమూర్తి మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని, విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించినపుడే నేటి సమాజం బాగుంటుందన్నారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు నాగసుబ్బయ్య, నరసింహులు, సీనియర్ పాఠకులను, అతిథులను గ్రంధాలయ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

## గృహ నిర్మాణశాఖా మంత్రి రాక నేడే

**రాయచోటి టౌన్.నవంబర్ 15 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాకు ఈ నెల 16వ తేదీన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ రానున్నారని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న కడప నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి రాయచోటి చేరుకుని ఉదయం 8 గంటలకు నారాయణరెడ్డిపల్లె జగనన్న లేఅవుట్‌ను పరిశీలిస్తారు. 9:30 నుంచి 11 గంటల వరకు కలెక్టరేట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి కడప విమానశ్రయానికి చేరకుని విజయవాడ వెళతారని తెలిపారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**ఓబులవారిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా వై.కోట, గాదెల తదితర పంచాయతీల్లో గ్రంథాలయ సిబ్బంది ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని లైబ్రేరియన్ బాషా తెలిపారు. తెలియని విషయాలు పుస్తకాల ద్వారా తెలుసుకొని మేథస్సును పెంపొందించుకోవడం కోసం సామాజికంగాను ప్రపంచ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. ఎంతో మంది మేథావులు గ్రంథాలయాల ద్వారానే పాఠ్యపుస్తకాలు చదివి గొప్పవారయ్యారన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహణ

**పులివెందుల రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త :**



పులివెందులలోని రమణప్ప సత్రం ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా లైబ్రేరియన్ కృష్ణకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయాలపై అవగాహన కల్పించారు. జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు కుళ్లు తెగుళ్లపై జాగ్రత్త వహించాలి

**– ఏవో శ్రీరాములు**

**ఓబులవారిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:**

అరటి, బొప్పాయి తదితర అంతర పంటలకు సంబంధించిన కుళ్లు తెగుళ్లు సోకకుండా తగిన జాగ్రత్తలు తతీసుకోవాలని ఏవో శ్రీరాములు తెలిపారు. వర్షాలు అధికంగా రావడంతో అరటి, బొప్పాయి, చెరకు వేరుశనగ తదితర పంటలకు తెగుళ్లు సోకుండా ఎరువులు పిచికారి చేసి సమపాళ్లలో సకాలంలో అందిస్తే కొంత నివారణ చర్యలు చేపట్టినట్లు అవుతుందని ప్రతి ఒక్కరూ సాగు చేసే రైతులు కుళ్లు తెగుళ్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాలు అధికంగా కురవడంతో ఈ సమస్యలు వస్తాయన్నారు. వీరి వెంట అసిస్టెంట్ ఏవో మధు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్తిరాల త్రేతేశ్వర ఆలయం గిరిప్రదర్శన మహా పుణ్యం

**చమర్తి జగన్‌మోహన్‌రాజు**

**రాజంపేట అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త**



అత్యంత ప్రాశస్త్యం కలిగిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయ గిరిప్రదర్శన పుణ్యప్రదమని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. కార్తీకమాసం సందర్భంగా సోమవారం రాత్రి ఆలయం చుట్టూ గిరిప్రదర్శన చేసిన భక్తులతో పాటు స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు జగన్‌మోహన్‌రాజు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిప్రదర్శనకు అత్తిరాల పుణ్యక్షేత్రం చుట్టూ గిరిప్రదర్శనకు ఏర్పాటు చేయడాన్ని భక్తులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గిరిప్రదర్శన జిల్లాలోనే మొదటి శైవక్షేత్రం అత్తిరాల అని పేర్కొన్నారు. గిరిప్రదర్శన మార్గాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్తీక పౌర్ణమినాడు అత్తిరాలలో గిరిప్రదర్శనకు శ్రీకారం చుట్టారని, పవిత్ర కార్తీక సోమవారం నాడు కూడ భక్తులు తరలిరావడం చూస్తే గిరిప్రదర్శనకు ఎంత భక్తితో వస్తున్నారో తెలుస్తోందన్నారు. అత్తిరాల ఆలయ గిరిప్రదర్శన అభివృద్ధికి ఎప్పుడు తలపెట్టినా తనవంతు సహకారం అందిస్తామన్నారు. అన్నదాన కార్యక్రమాల్లో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పోలి శివకుమార్, శేషారెడ్డి, నాగేంధర్, విజయ్‌కుమార్ రాజు, శివప్రసాద్‌నాయుడు, గురు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**సంబేపల్లె.నవంబర్ 15 ప్రభాతవార్త**



గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల పోస్టర్లును మంగళవారం ఉదయం పాఠశాలలో లైబ్రేరియన్ రెడ్డిశేఖర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలతోనే జ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులు గ్రంధాలయాలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత ఎంత పెరిగినా ఎన్ని కంప్యూటర్‌లు వచ్చినా గ్రంధాలయ ప్రాధాన్యత ఇప్పటికీ తగ్గలేదన్నారు. నవంబర్ 14న ప్రారంభమయిన జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించేందుకు ఈ వారోత్సవాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మార్ల ఓబుల్‌రెడ్డి, వెంకట్రామరాజు, నబి రసూల్, సురేందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**'వార్త'కు స్పందన**

## బోయనపల్లె భూకబ్జాపై విచారణకు కలెక్టర్ ఆదేశం

**నివేదిక కోరిన జిల్లా రిజిస్ట్రార్**

**రాజంపేట అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త**

రాజంపేట మండలం మన్నూరు గ్రామ పొలంలో నిషేదిత భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా విచారణకు ఆదేశించారు. సమగ్ర నివేదిక పంపాలని రాజంపేట ఆర్‌డిఒ, తహశిల్దారులను ఆదేశించినట్లు తెలిసింది. 'వార్త' దినపత్రికలో 'రాజంపేటలో 4 కోట్ల విలువైన ప్రభుత్వభూమి కబ్జా' శీర్షికన వార్త వెలువడిన విషయం తెలిసిందే. ఈ వార్త కథనంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. నిషేదిత భూములు రిజిస్ట్రేషన్ చేసే వ్యవహారంపై సీరియస్‌గా పరిగణించినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ వ్యవహారంపై ఎలా రిజిస్ట్రేషన్ చేశారన్న అంశంపై అన్నమయ్య జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రార్‌ను నివేదిక కోరినట్లు తెలిసింది. కలెక్టర్ ఆదేశాలతో జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య, రాజంపేట సబ్‌రిజిస్ట్రార్‌ను నివేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిసింది. సంబంధించిన డాక్యుమెంట్‌లను పంపాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ విషయమై 'వార్త' రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ పార్వతిని వివరణ కోరగా జిల్లా రిజిస్ట్రార్ నివేదిక కోరిన విషయం వాస్తవమేనని ధృవీకరించారు.

## కృష్ణ మృతి తీరనిలోటు

**పులివెందుల, నవంబరు 15, ప్రభాతవార్త :**



నూవర్‌స్టార్ కృష్ణ మృతి సినీ రంగానికి తీరనిలోటు అని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. పులివెందులలోని పూలంగళ్ల కూడలిలో మంగళవారం కృష్ణ చిత్రపటం వద్ద అభిమానులతో కలిసి ఆయన నివాళులర్పించారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హఫీజ్, సోఫాలవీరా, కమాల్‌బాషా, వెంకటస్వామి, శ్రీరాములు, హాస్పిటల్ సూరి, జైపాల్‌రెడ్డి, కొండయ్య, నాగభూషణం, రాజేష్, నాగశివ, కౌన్సిలర్లు డేనియల్, ఖాదర్‌బాషా, కిషోర్, రంగనాయకులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం అలవరచుకోవాలి

**పులివెందుల రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అల వరచుకోవాలని తొండూరు గ్రంథాలయ అధికారిణి స్వరూపరాణి అన్నారు. గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పుస్తక పఠనం గురించి ఆమె వివరించారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**కలికిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ఎంపిడిఓ గంగయ్య ఆదేశాల మేరకు స్తానిక సర్పంచ్ రెడ్డి రామ్, కార్యదర్శి తిమ్మారెడ్డిల ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మంగళవారం గజ్జెలవారిపల్లె, పాతహరిజవాడ, మర్రికుంటపల్లె రోడ్డు గ్రామాల్లో సిబ్బందితో ఈ చర్యలు చేపట్టి మురుగనీటిని తొలగించి, డ్రైనేజి కాలువలు, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడం జరిగింది. కార్యదర్శి తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని మురుగనీరు నిల్వ లేకుండా జా గ్రత్తలు తీసుకోవాలని సూచించారు.